ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 19, మే 2026 16 పేజీలు



# టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్

16వ పేజీలో...





# అన్నదాత ఆగ్రహం

## నెలలు గడుస్తున్నా కాటాలు కాని ధాన్యం

- నడిరోడ్డుపై ధాన్యానికి నిప్పు పెట్టి నిరసన
- నిలిచిపోయిన వాహనాలు
- డీఎస్పీ ఆదినారాయణ హామీతో శాంతించిన అన్నదాతలు
- డి.ఎస్.పి చొరవతో మిల్లులలో అన్లోడ్ అవుతున్న దాన్యం

చండ్రుగొండ, ప్రభాతవార్త

చండ్రుగొండ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాటాలు లోడింగ్ కాక నెలల గడుస్తున్న క్రమంలో అన్నదాతలు ఆగ్రహానికి గురై సోమవారం జాతీయ రహదారిపై ధాన్యం పోసి నిప్పు పెట్టిన ఘటన చండ్రుగొండ మండలంలో చోటు చేసుకున్నది.

వివరాల్లోనికి వెళితే......చండ్రుగొండ మండలం గానుగుపాడు సొసైటీ పరిధిలో దామరచర్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో సంబంధిత అధికారుల పనితీరుతో కాటాలు తో పాటు లోడింగ్ నత్తనడకన నడుస్తున్నది కొనుగోలుతో పాటు కాటాలు కాక ఒకవేళ అయినా లోడింగ్

2వ పేజీలో...



# ప్రచండ భానుడు

2వ పేజీలో...

- పెరిగిన ఉష్ణోగ్రతలు
- ఉక్కపోతతో అల్లాడుతున్న జనం
- మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి
- అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు
- గృహాలకే పరిమితమైన జనం
- రోహిణి కార్తెను తలచుకొని ఆందోళన
- జూన్ మొదటి వారంలో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

సూర్యుడు సుర్రుమంటున్నాడు. ప్రచండ బానుడి ప్రతాపానికి జన జీవనానికి ఇబ్బంది కలుగుతుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిప్పుల కొలిమి ని తలపిస్తుంది. మరో నాలుగైదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న నాలుగు రోజులు 45 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలలో తీవ్ర వడగాలులు కూడా విస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తున్నాయి. అయినప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గలేదు. మరో వారం రోజులు ఎండలు మండే అవకాశం ఉండడంతో అత్యవసరమైతేనే బయటికి రావాలని వాతావరణ శాఖ ప్రజలకు సూచించింది. తీవ్ర ఎండ,

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- బూర్గంపాడులో వివిధ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్
- సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు మరియు సహాయక చర్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందన, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్




16వ పేజీలో...

# అన్నదాత ఆగ్రహం

## మొదటి పేజీ తరువాయి..

కాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు అకాల వర్షాలతో తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి అన్నదాతల బాధలు వర్ణాతీ తీయంగా మారింది రోజులే కాదు వారాలు, నెలలు గడుస్తున్న కొద్దీ అన్నదాతల లో. ఆందోళన మొదలైది సంబంధిత అధికారులు సరిగా స్పందించక పోవడనికి తోడు మిల్లర్లకు ట్రాక్టర్లతో ధాన్యాన్ని పంపించిన ట్రాక్టర్లను అన్లోడ్ చేసుకోకపోగా నాలుగు రోజుల అనంతరం తిరిగి పంపించడంతో సోమవారం అన్నదాతలు అందరూ ఆందోళనకు దిగి దాన్ని కొనుగోలు కేంద్రానికి పక్కనే ఉన్న జాతీయ రహదారిపై ఇరువైపుల ధాన్యం లోడుతో ఉన్న ట్రాక్టర్లను అడ్డంగా నిలిపి తను పండించిన పంటనే రోడ్డుపై రాసి పోసి కాల్చి నిరసన తెలుపుతున్న క్రమంలో సమాచారం అందుకున్న కొత్తగూడెం డిఎస్పి ఆగమేఘాలపై నిమిషాల వ్యవధిలో నే అక్కడికి చేరుకున్నారు వెంటనే అన్నదాతలతో మాట్లాడి సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అన్నదాత బాధలను తెలుసుకొని..... ఇన్ని రోజులు ఓపిక చేశారుగా ఒక్కరోజు నాకు అవకాశం ఇవ్వండి మీ సమస్యను పరిష్కరిస్తా అని హామీ ఇవ్వడంతో అన్నదాతలు కాస్త ఆలోచించి స్వయంగా..... డి.ఎస్.పి సారే మాటిచ్చారుగా అంటూ ఆందోళన కాస్త శాంతింప చేసి సహకరించారు దీంతో డిఎస్పి ఆదినారాయణ సంబంధిత పై స్థాయి అధికారులతో మాట్లాడి ఎక్కడ లోపం ఉందో గుర్తించి వెంటనే మిల్లర్లతో మాట్లాడి లోడ్ అయిన ట్రాక్టర్లను అన్లోడ్ చేసేలా మాట్లాడి స్థానిక తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో దిగుమతి ప్రారంభించారు. అదేవిధంగా మంగళవారం లారీలతో ధాన్యాన్ని తరలించే ప్రక్రియ సంబంధిత అధికారులతో ప్రారంభిస్తామని తెలపడంతో అప్పటిదాకా ఆందోళన తో ఉన్న అన్నదాతల ముఖములో ఆనందం కనిపించింది దీంతో అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో ట్రాఫిక్ ను నివారించి వాహనాలను క్లియర్ చేసినారు అనంతరం అక్కడికి చేరుకున్న స్థానిక తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ అన్నదాతలతో మాట్లాడి తమ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు వీలైనంతవరకు లారీలతో ధాన్యాన్ని తరలించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు ప్రస్తుతానికి మిల్లర్లలో బీహార్ వలస కూలీలు లేనందున కొంత జాప్యం జరిగిందన్నారు. మంగళవారం నుండి యధావిధిగా లారీలతో ధాన్యాన్ని తరలిస్తామని తెలిపారు.

# ప్రచండ భానుడు

## మొదటి పేజీ తరువాయి..

ఉబ్బ తో పాటు వడగాలులు వీచనున్నందున ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ప్రజలు జాగ్రత్త వహిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఎండలో ప్రయాణిస్తే, తిరిగితే ఎండదెబ్బ సోకడంతో పాటు వాంతులు విరోచనాలు అయ్యే అవకాశం ఉన్నందున గృహాలకే పరిమితం కావాలని వాతావరణ శాఖ పేర్కొంది. ఉబ్బ కూడా తీవ్ర రూపం దాల్చింది. కూలర్లు, ఏసీలు, ఫ్యాన్లు వేసుకుంటే ఉక్కపోత నుండి ఉపశమనం కలవడం లేదు. లావుగా ఉన్నవారు ఉబ్బతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రోహిణి కార్తె ఈనెల 25న ప్రారంభం కానుంది. రోహిణి కార్తె లో ఎండ తీవ్రత మరింత పెరుగుతుంది. రానున్న నాలుగైదు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. ఆ తర్వాత రోహిణి కార్తె ప్రవేశంతో ఎండ తీవ్రత తగ్గే అవకాశం కలగడం లేదు. మే 26 నుంచి 15 రోజుల పాటు రోహిణి కార్తె ఉంటుంది. ఆ తర్వాత మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఈ లోపు నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు కురిసి వాతావరణం చల్లబడుతుంది. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు అండమాన్ ను తాకాయి. ఈనెల 26న కేరళ రాష్ట్రాన్ని ఋుతుపవనాలు తాకుతాయని వాతావరణ శాఖ తెలిపింది. జూన్ మొదటి వారంలో తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు తాగితే వర్షాలు కురిసి వాతావరణం చల్లబడుతుంది. అంతవరకు ఎండ తీవ్రతతో జనం ఇబ్బందులు పడక తప్పదు. రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ విద్యుత్ వినియోగం కూడా అదే స్థాయిలో పెరుగుతూ వస్తుంది. సాయంత్రం ఐదు గంటల తర్వాతనే జనం ప్రయాణించేదుకు మొగ్గుచూపుతున్నారు. ఉదయం మాత్రం 10 గంటల లోపే ప్రయాణాలను ముగించుకుంటున్నారు. ప్రస్తుతము శుభకార్యాలు లేకపోవడంతో హడావుడి తగ్గింది. శుభకార్యాలు ఉన్నట్లయితే ఎండవేయడమేకి ఇబ్బందులు పడక తప్పదు. శుభ కార్యాలకు కొంత విరామం రావడంతో ప్రయాణాలు తగ్గుముఖం పట్టాయి. చెరువుల్లో, బావుల్లో నీటిమట్టం తగ్గింది. ఉపాధి కూలీలు కూడా ఉదయాన్నే పనులకు వెళ్తున్నారు. ఎండ దెబ్బ సోకకుండా కూలీలకు పనుల వద్ద తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందజేస్తున్నారు. ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా వరి కొయ్యలకు రైతులు నిప్పులు పెడుతున్నారు. దీంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒకచోట వరి కొయ్యలకు నిప్పులు పెట్టడంతో మంటలు వ్యాపించి వ్యవసాయ భూములు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు, స్టార్లర్లు కాలిపోతున్నాయి. దీంతో వివాదాలు పోలీస్ స్టేషన్ దాకా చేరుకుంటున్నాయి. వరి కొయ్యలకు నిప్పులు పెట్టడంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కూడా కల్పిస్తున్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెడితే జరిగే నష్టాన్ని వివరిస్తున్నప్పటికీ రైతులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పోలీస్ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాల్సి న పరిస్థితి నెలకొంది. గ్రామాలలో రైతులు వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా అవగాహన కల్పించే చర్యలను అధికారులు మరింత ముమ్మరం చేశారు. నిప్పులు పెట్టిన సమయంలో గాలులు వీస్తుండడంతో సమస్య తీవ్రమవుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈసారి ఎండ తీవ్రత జనజీవనాన్ని స్తంభింప చేస్తుంది.

# ఉపాధికూలీని పరామర్శించిన నాయకులు

గార్ల,మే18,ప్రభాతవార్త:



ఉపాధిహామి కూలీలు పనులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తి తండా గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బానోత్ సెట్రాంను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్, నాయకులు సోమవారం పరామర్శించారు. సెట్రాం ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ హన్మంతరావును అడిగి తెలుసుకున్నారు. పాముకాటుకు గురైన ఉపాధి కూలీ సెట్రాంను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితుడు కోలుకునే వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య చైతన్యానికి 2కే రన్ దోహదం చేస్తుంది

చిన్నగూడూరు,మే18,ప్రభాతవార్త:

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో 2కే ర్ నిర్వహించగా ఎస్సై కుశ కుమార్ పాల్గొని జెండా ఊపి




ప్రారంభించాడు. ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2కే రన్‌లో యువత, ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రజిని, ఎంఈవో రవికుమార్, ప్రవీణ్‌కుమార్, భాస్కర్, సర్పంచ్‌లు రమేష్, కమలాకర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,మే18,ప్రభాతవార్త:

మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సోమవారం రోటరీక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సిఐ రఘుపతిరెడ్డి, రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా తమకాళ్లపై తాము నిలబడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో విద్యార్థులకు టీవీలు, ల్యాప్‌టాప్‌లు, బెంచీలు, విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు, రీయుసబుల్ శానిటరీ ప్యాడ్స్, వాటర్ ప్లాంట్‌లు, యువత ఉపాధి గేదెలు, కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలతో పాటు గత పెద్దెనిమిది ఏండ్లుగా రోటరీక్లబ్ సేవలు విస్తరించాయని తెలిపారు. అనంతరం డిఎస్పి, సిఐలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జంగాల విజయ్‌కుమార్, బిక్కి వెంకటేశ్వర్లు, తోర్నాల నగేష్‌కుమార్, శంతన్‌రామరాజు, గిరిధర్ గుప్తా, నాగేందర్, నాగేశ్వరరావు, మోహన్‌రెడ్డి, లక్ష్మినర్సింహారావు, సత్యం, నర్సింహారావు, వెంకన్న, రమేష్, మంగపతిరావు, శ్రీనివాస్, వెంకన్న, శ్రావణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# శాంతినికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరిపెడ,మే18,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో 20సంవత్సరాల క్రింత పదోవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం ఎంత దూరం చేసినా పాఠశాల అనుబంధం మాత్రం ఎప్పటికీ చెరగదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఎంతోకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగాణం సందడి వాతావరణంతో నిండిపోయింది. ఒకప్పుడు కలసి చదివిని తరగతి గదులు, ఆడుకున్న మైదానాలు, చిన్ననాటి అల్లర్లు అన్ని ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, జ్ఞాపికల అందజేత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, రామచంద్రయ్య, అశోక్, విశ్వనాథ్, వీరన్న, మోమిన్, రమేష్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి రన్‌తో క్రీడా సందడి

మరిపెడ,మే18,ప్రభాతవార్త:




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మరిపెడలో క్రీడా వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కార్గిల్ సెంటర్ వరకు ప్రత్యేక 2కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో సిఐ పవన్‌కుమార్‌తో కలసి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్‌రెడ్డి పాల్గొని యువతకు క్రీడా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో అవసరమని పెర్కొన్నారు. యువత రోజువారి జీవితంలో వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాలం సునిత రవీందర్‌రెడ్డి, ఎస్సై సతీష్, మున్సిపల్ కమిషనర్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నరేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- నరేష్ దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెల్లం నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు అతని దశదిన కర్మకు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం పాల్గొని నరేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువ నాయకుడు అకాల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీతమ్మ సాగర్ ప్రాజెక్టు విషయంలో నిర్వాసితుల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి నరేష్ అని కొనియాడారు అనేక ప్రజా సమస్యలు పట్ల పోరాటాలు నిర్వహించారని ఆయన మృతి ఆదివాసి సమాజానికి తీరని లోటని తెలిపారు నరేష్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం

**- ఐటిడిఏ పీఓ బి.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:



వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల కొరకు అర్జీలు పెట్టుకునే గిరిజనులకు సత్వరమే అందేలా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి దరఖాస్తులను ఫిర్యాదులను సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడిఎంహెచ్వో సైదులతో కలసి స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఏజెన్సీ ఏరియాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను పి ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పి ఓ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని అన్నారు. ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల యూనిట్ అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గిరిజనుల ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిరక్ష ్యల్లి, జాప్యం చోటుచేసుకోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. సమస్యల వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని యూనిట్ అధికారులకు సూచించారు. గిరిజనుల సేవలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణితో పనిచేయాలని తెలిపారు. గిరిజనులు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. గిరిజన దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు గిరిజనులకు మరింత చేరువ కావాలని, గిరిజనుల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల యూనిట్ అధికారులు సమిష్టిగా పనిచేయాలని ఐటీడీఏ పీవో ఆదేశించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరిజన వికాసం పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక మరియు మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక అభివృద్ధి కల్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల సిబ్బంది నరేందర్, లింగా నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:




దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది సోమవారం సన్మానించారు దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాల భాగంగా 8 వ రోజు పదవతరగతి లో పాఠశాల ప్రథమ స్థానంలో పాసైన తాటిపూడి యశస్వినీ రెండవ స్థానంలో నక్కా మహేష్ కుమార్ లను సర్పంచ్ పెద్దిం చిన్నక్క అభినందనలు తెలిపారు మిగిలిన విద్యార్థులకు కూడా ప్రశంసిస్తూ, ఆమె చేతుల మీదుగా టి సి స్టడీ సర్టిఫికెట్ భోనఫైడ్ పదవ తరగతి నెట్ మెమో అందించారు ప్రస్తుతం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు రాబోవు విద్యా సంవత్సరంలో మన దగ్గర్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాయిన్ కావాలని కోరుతూ పదవ తరగతిలో ఎలాగయితే కష్టపడి చదివి పాస్ అయ్యారో అలాగే ఇంటర్ కూడా చదివి పాసై మీ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బైరెడ్డి సతీష్ కొత్తూరీ సీతారామారావు షేక్ హుస్సేన్ అహ్మద్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రమణమ్మ, పాఠశాల హెచ్ఎం కోటేశ్వరి టీచర్స్ శాస్త్రి శ్రీను రామకృష్ణ సరస్వతి చైతన్య నర్మదా ప్రసన్న విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**- 2 కె రన్ నిర్వహణ**

**- ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:





తెలంగాణ ప్రజా ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 2 కిలోమీటర్ల రన్ బూర్గంపహడ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులు ప్రజాప్రతినిధులు సోమవారం జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, మహిళలు 2 కిలోమీటర్ల దూరం ఉత్సాహంగా పరుగెత్తారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ యువత, పెద్దలు ప్రతి రోజు కనీసం 1 లేదా 2 కిలోమీటర్లు రన్నింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారు అని, శారీరక దృఢత్వం, ఆరోగ్యకర జీవనశైలి, ఫిజికల్ లిటరసీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రన్ అనంతరం పాల్గొన్న వారికి శారీరక వ్యాయామం, ఫిట్ నెస్ ప్రాముఖ్యతపై స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై దేవసింగ్, బూర్గంపహడ్ సర్పంచ్ మందా నాగరాజు, లక్ష్మీ ్మపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, కానిస్టేబుల్ సురేష్ నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్రప్రసాద్, గ్రామ యువత పాల్గొన్నారు.

# ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు

చర్ల ప్రభాతవార్త:






చర్ల మండలంలోని పలు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ తుకారామ్ రాథోడ్ ఆదేశాల మేరకు, పీసీపీఎన్డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఒక స్కానింగ్ సెంటర్‌ను అధికారులు సీజ్ చేశారు. తనిఖీల్లో భాగంగా స్థానిక సాగర్ హాస్పిటల్‌ను పరిశీలించగా, అక్కడ కనీసం గైనకాలజిస్ట్ (స్త్రీల వైద్య నిపుణులు) లేకుండానే స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన అధికారులు.. గ్రామపంచాయతీ, పోలీస్ శాఖ అధికారుల సమక్షంలో స్కానింగ్ మిషన్ ఉన్న గదిని పూర్తిగా సీజ్ (బంధ్) చేశారు. ఈ ఉల్లంఘనకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు.

అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అనుమతులు తప్పనిసరిగా పొందిన తర్వాతే వాటిని నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఈ ఆకస్మిక తనిఖీల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామదాస్, చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక, డిప్యూటీ డెమో నాగలక్ష్మి ్మ, గ్రామపంచాయతీ వీఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 2కే రన్




**మణుగూరు, ప్రభాతవార్త, మే 18:**
మణుగూరు పట్టణంలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహించారు. మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు 2కే రన్ నిర్వహించగా సమితి సింగారం సర్పంచ్ మాధవరావు జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం ఎంపిడిఓ ఆధ్వర్యంలో 2 కె రన్




**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 18:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫిట్ అండ్ యాక్టివ్ 2 కె రన్ ను అశ్వాపురం మండల కేంద్రంలో ఎంపిడిఓ ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.స్థానిక గౌతమీ నగర్ కాలనీ గేటు వద్ద నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు,పుర ప్రముఖులు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల గ్రామపంచాయతీలో ఘనంగా యువజన వారోత్సవాలు

### ఉత్సాహంగా సాగిన యోగా, మెడిటేషన్ మరియు వాకథాన్....
### పాల్గొన్న ఎంపీడీవో సాయి పవన్, సర్పంచులు......





**పలిమెల, మే 18, ప్రభాత వార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక్త 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా..సోమవారం నుండి పలిమెల గ్రామపంచాయతీ పరిధిలో యువజన వారోత్సవాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మే 18 నుండి మే 23 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు యువత, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పలు ఆరోగ్యకరమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మానసిక ప్రశాంతతకు యోగా.. శారీరక దృఢత్వానికి వాకథాన్!.....ఈ వారోత్సవాల ప్రారంభం సందర్భంగా పలిమెల గ్రామపంచాయతీలో ఉదయాన్నే ప్రత్యేకంగా యోగా మరియు మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా నిర్వాహకులు వివరించారు. అనంతరం యువతలో చైతన్యాన్ని నింపుతూ రెండు కిలోమీటర్ల మేర "వాకథాన్త్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ వాకథాన్‌లో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ ఉత్సాహపరిచారు.ప్రజాప్రతినిధులు, అధికారుల పిలుపు.....ఈ కార్యక్రమంలో పాలుగోన్నా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నెముక అని, వారి శారీరక, మానసిక వికాసానికే ప్రభుత్వం ఈ యువజన వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో యువత భాగస్వామ్యం వహించి గ్రామాలను ప్రగతిపథంలో నడిపించాలని వారు పిలుపునిచ్చారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రతిరోజు యోగా, వ్యాయామం వంటివి అలవర్చుకోవాలి. అప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అని సాయి పవన్, ఎంపీడీవో అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే ఐదు రోజుల పాటు మరిన్ని వినూత్న కార్యక్రమాలతో ఈ వారోత్సవాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటుపై హర్షం

**మల్హర్ రావు, మే 18, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు బూడిద సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల గుర్తింపుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం అని అన్నారు.ఈ కార్యక్రమానికి టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఉన్నత స్థాయి కమిటీని నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జీవో నెంబర్ 679 ద్వారా ఏర్పాటైన కేకే కమిటీ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి దోహదపడి నిజమైన ఉద్యమకారు



లందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో గత 9 ఏళ్లుగా చేసిన నిరంతర పోరాటాలు, అనేక వినతుల ఫలితంగానే ఈ కమిటీ ఏర్పాటైందని, అందుకు టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, కోట చంద్రమోళి, బడితల వెంకటస్వామి, గడ్డం లచ్చయ్య, కోట నవీన్, గణేష్, జునగరి పద్మ, మేకల కళ, వసంత, యశోద, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మల్హార్ మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

### బిఆర్ఎస్ నాయకుల సవాల్

**మల్హర్ రావు, మే 18, ప్రభాతవార్త** మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇనుముల సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇనుముల సత్యనారాయణ మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పుట్టిన రోజు సందర్బంగా తలసేమియా వ్యాధి గ్రాస్తుల కోసం భారీ ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక మాట్లాడుతున్నారని అన్నారు. రుద్రారం గ్రామ అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు బాధాకరమని, ఎవరి హయాంలో గ్రామం అభివృద్ధి చెందిందో రుద్రారం ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు.

## స్విమ్మింగ్ పూల్ వద్ద డస్ట్ కంట్రోల్ మిషన్‌ను ఏర్పాటు చేయాలి

### - మణుగూరు ఏరియా టీబీజీ కేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 18:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీ వీ కాలనీ లోని స్విమ్మింగ్ పూల్ వద్ద అదునాతనమైన డస్ట్ కంట్రోల్ మిషన్ ఏర్పాటు చేయాలని ఏరియా టిబిజికె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన సోమవారం భద్రాద్రి స్టేడియం ప్రాంగణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను ఆయన సందర్శించి పరిశీలించారు. స్విమ్మింగ్ పూల్ వద్ద కోతుల బెడద నివారణకు ఫెన్సింగ్, చిన్నారులు, మహిళలు సేద తీరేందుకు కూర్చొనే బల్లలు,సరిపడా సేఫ్ గార్డ్స్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సర్పంచ్ ఉషారాణి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 18:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు లో సోమవారం మండలం లోని సాంబాయిగూడెం గ్రామ సర్పంచ్ చిడెంఉషారాణి, ఉప సర్పంచ్ పి. రమేష్ లు కలిసి గ్రామ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.సమస్యలను పరిశీలించి తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి. ఈశ్వరమ్మ, జె. స్రవంతి, టి. వినోద్ కుమార్, పి. కొండయ్యా, సిహెచ్. నిరోషా, తమ్మిశెట్టి సాంబ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ముఖ గుర్తింపు కార్యక్రమం

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 18;**
మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో సోమవారం సామాజిక పెన్షన్ దారుల కు ముఖ గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి సంధ్య వృద్ధాప్య,వింతుతువు,వికలాంగులు,ఒంటరి మహిళ పెన్షన్ తీసుకునే లబ్ధిదారుల కు ముఖ గుర్తింపు ప్రక్రియ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంగళవారం కూడా ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని,గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు రాలేని పరిస్థితుల్లో ఉన్న వికలాంగులు,వృద్దులు పంచాయతీ కార్యదర్శికి సమాచారం పంపి తమ నివాసంలో ఆధార్ కార్డుతో ఉండగలరని,తమ దగ్గరికే వచ్చి ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# 2కే రన్,యోగా కార్యక్రమాలు నిర్వహణ

**పాల్వంచ ,మే 18,ప్రభాతవార్త :**

పాల్వంచ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లక్ష్మీ మ్రదేవిపల్లి నుండి పెద్దమ్మతల్లి దేవాలయం వరకు మండల స్థాయి యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా సోమవారం "2కే రన్", "యోగా", "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్" మరియు "ఫిజికల్ లిటరసీ" కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బొగ్గ నారాయణ మాట్లాడుతూ యువత క్రమం తప్పకుండా యోగా,వ్యాయామాలు, క్రీడల్లో పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.నిత్య జీవితంలో యోగా,వ్యాయామాలను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వం,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడాస్ఫూర్తి




పెంపొందుతుందని తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ.శ్రీరామ్ మూర్తి,పాల్వంచ రూరల్ ఎస్‌హెచ్‌ఓ బి.సురేష్,ఎంపీఓ వై.చెన్నకేశవరావు,లక్ష్మీ మ్రదేవిపల్లి మరియు బసవతార కాలనీ సర్పంచులు బి.మంజుల,కాశమ్మ, కార్యదర్శులు,యువత పాల్గొన్నారు.




# రేపు యూత్ పార్లమెంట్...

**కొత్తగూడెం టౌన్, మే 18 ప్రభాతవార్త:**

ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" యువజనోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈనెల 20వ తేదీన రాష్ట్రంలోని యువత కోసం యూత్ లీడర్షిప్ సమ్మిట్ లీడ్ విత్ విజన్ అండ్ ఇన్స్పైరే ది ఫ్యూచర్ భాగంగా యువ ప్రతి నిధులచే యువ పార్లమెంట్, పెయింటింగ్ కాంపిటీషన్ ను నిర్వహించనున్నారు. ఉదయం 11:00 గంటల నుండి 1:30 వరకు పాల్వంచ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. 18 నుండి 29 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఇందులో పాల్గొనుటకు అర్హులని జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుకు న్యూడెమోక్రసీ నిరసన

**పాల్వంచ,మే 18,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ నటరాజ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ద్విచక్ర వాహనాలకు తాళ్లు కట్టి లాగుతూ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాల్వంచ పట్టణ శాఖ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు నుంచే చమురు సంక్షోభం కృత్రిమంగా సృష్టించబడుతోందని తమ పార్టీ హెచ్చరించిందన్నారు. ఎన్నికలు పూర్తయ్యిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం చమురు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరించిందని ఆరోపించారు.ప్రపంచ యుద్ధాలను సాకుగా చూపిస్తూ చమురు నిల్వలపై ఆధిపత్యం సాధించేందుకు అమెరికా ప్రయత్నించినప్పటికీ,పలు దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాయని తెలిపారు.కానీ భారతదేశంలో మాత్రం ప్రజలను




భయభ్రాంతులకు గురిచేసి,ఎన్నికల అనంతరం ఇంధన ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. ఇంధన ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. మల్లేష్, వెంకటేశ్వర్లు, సంపత్, మహేష్, నరేష్, రాజేష్, రమణ, నాగరాజు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో ఘనంగా 2కే రన్

**- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, యువత**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే18:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సాయిబాబా ఆలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు సోమవారం 2కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలో 99రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు 2కె రన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాళ్లూరి రవి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ దినచర్యగా పాటించాలని, వ్యాయామం శారీరక, మానసికోల్లాసానికి దోహద పడుతుందని అన్నారు. యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఫిట్, ఆక్టివ్ తెలంగాణ, మారథాన్, ఫిజికల్ లిటరసీపై 2కె రన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 2కె రన్ లో మార్నింగ్ వాకర్స్, క్రీడా కారులు, యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎంపీవో తులసీరామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్, సర్పంచ్లు కోర్సా రమేష్, కృష్ణ, ఉప సర్పంచ్ నరేష్, నవీన్, ఈజీఎస్ ఏపీఓ రామారావు, బాపట్ల వెంకటేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, ఉసికల నరసింహారావు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహిద్దాం

**- ఉద్యమకారుల ఫోరం పిలుపు**

**- జెండా ఆవిష్కరణకు తొలిదశ, మలిదశ ఉద్యమకారులకు ఆహ్వానం**

**- ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న కేజీఎస్ మ్యాథ్యూస్**

**కొత్తగూడెం టౌన్, మే 18 ప్రభాతవార్త:**

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని జూన్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. ఫోరం జిల్లా కార్యదర్శి కేజీఎస్ మ్యాథ్యూస్ అధ్యక్షతన కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మ్యాథ్యూస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలిదశ, మలిదశ ఉద్యమకారులంతా జూన్ 2న జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జాతీయ పతాకంతో పాటు తెలంగాణ జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని



ప్రాంతాల నుంచి ఉద్యమకారులు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారుల సేవలను ఎప్పటికీ మరవలేమని, అవతరణ దినోత్సవం వారికి గౌరవప్రదమైన సందర్భమని అన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఫోరం నిరంతరం కృషి చేస్తోందని, పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని, సమస్యల పరిష్కారానికి సమయం ఆసన్నమైందని ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశంలో కామేశ్వరావు, రాజయ్య, కొమరయ్య, వీరస్వామి, సీతారాం, మంగపతి, గౌస్, పురుషోత్తం, మాతి నాగేశ్వరావు, కృష్ణార్జునరావు, మండే అంజనేయులు, టి. వెంకట రాజయ్య, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న మ్యాథ్యూస్‌ను సభ్యులు శాలువాతో సత్కరించారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కోసం కలెక్టరేట్ ముట్టడి

**- పూర్తయిన 350 ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్**

**- నిధులు మంజూరు చేయకుంటే ఆక్రమణ చేస్తామని హెచ్చరిక**

**కొత్తగూడెం కార్పొరేషన్, మే 18 ప్రభాతవార్త:**





కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెం, నూతన వెన్నెల నగర్ కాలనీలో నిర్మించిన 824 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు మంజూరు చేసి, పూర్తయిన 350 ఇండ్లను వెంటనే నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొత్తగూడెం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. "సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్స్ కన్వీనర్, "ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. 20 ఏళ్లుగా ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని, ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జలాల్ మాట్లాడుతూ, "పూర్తయిన 350 ఇండ్లు ఏడాదిన్నర నుంచి పంపిణీకి నోచుకోలేదు. గత ప్రభుత్వం, అధికారులు చిట్టీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. ఆ లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం ఎలా న్యాయం చేస్తుందో చెప్పాలి. లేకుంటే పూర్తయిన ఇండ్లను నిరుపేదలతో కలిసి ఆక్రమించుకుంటాం" అని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న మిగతా ఇండ్లకు కూడా వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగీలాల్‌కు సన్మానం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 18:**



పాపకొల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పాపకొల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల మరోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నికైన మాలోతు మంగీలాల్ నాయక్ కు ఘనంగా సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పలువురు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో మండల అభివృద్ధితోపాటు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని నాయకులు పలువురు ఈ సందర్భంగా అభినందించారు.

# కాంగ్రెస్ నాయకులను టార్గెట్ చేస్తూ కథనాలు ప్రచురించడం రాజకీయ దుష్ప్రచారమా?

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు**



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలో ఇటీవల కొన్ని ఘటనలను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఒక వర్గ మీడియా(ప్రభాతవార్త కాదు) కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన పిల్లి రాహుల్‌ను పోలీసులు దొంగతనం కేసులో అనుమానితుడిగా అదుపులోకి తీసుకున్న ఘటనను రాజకీయ రంగు పులుముతూ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినితో దిగిన ఫోటోలను ప్రచురించడం దురుద్దేశపూర్వక చర్యగా కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయన్నారు.ఒక వ్యక్తి ప్రజాప్రతినిధులు లేదా నాయకులతో ఫోటోలు దిగినంత మాత్రాన అతనికి జరిగిన ప్రతి ఘటనను రాజకీయంగా ముడిపెట్టడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ కార్యక్రమాల్లో నాయకులతో వందలాది మంది ఫోటోలు దిగుతారని, వాటిని ఆధారంగా చేసుకుని పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం అనైతికమని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా గోవిందాపురం ఎల్ గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ఎలాంటి అధికారిక నిర్ధారణ లేకుండానే కాంగ్రెస్ నాయకుల పేర్లు ప్రచారంలోకి తేవడం బాధ్యతారాహిత్యమని స్థానిక నేతలు అంటున్నారు. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్న సమయంలో కొన్ని మీడియా సంస్థలు ముందస్తు తీర్పులు ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు.ఇటీవల పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని వరుస కథనాలు ప్రచురించడం వెనుక రాజకీయ కోణం ఉందన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన మీడియా, రాజకీయ ప్రేరేపిత కథనాలతో వాతావరణాన్ని కలుషితం చేయడం తగదని సూచించారు.నిజ నిర్ధారణ లేకుండా వ్యక్తులు, రాజకీయ పార్టీల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వార్తలు ప్రచురించకుండా మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. నిజంగా వ్యక్తులు అలాంటి వాటికి పాల్పడినప్పుడు పార్టీ వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తుంది ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, రావినూతల సర్పంచ్ బద్రూ నాయక్, ఎర్రంశెట్టి సుబ్బారావు, కందుల పాపారావు, మరీదు శీను తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యవంత శిశువుల జననాలు లక్ష్యం కావాలి

**- కిశోరి వికాసం కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత**

**మధిర మే 18 ప్రభాతవార్త:**



భవిష్యత్తు ఆరోగ్యపరమైన తెలంగాణ నిర్మాణంలో భాగంగా జిల్లాలో ఏ ఒక్క శిశువు అనారోగ్య లక్షణాలతో జన్మించకుండా చూడాలనే లక్ష్యంతో అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగాకిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా మధిర ఏరియా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను కిందిస్థాయి వరకు తీసుకువెళ్లి అవగాహన కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రసవాల్లో కొంత మంది పిల్లలు రక్తహీనతతో,మరికొంత మంది తగిన బరువు లేకుండా,మరికొంత మంది పిల్లలు ఇతర లోపాలతో జన్మిస్తున్నారని,ఇటువంటి లోపాలన్నింటినీ పూర్తిగా నివారించాలంటే కిశోరి బాలికల్లో తగిన అవగాహన కలిగించడం వల్లే సాధ్యమవుతుందని అన్నారు.తక్కువ వయసులో జరిగే వివాహాలు,తగిన పోషకాహారం తీసుకోకపోవడం వంటి కారణాలే గర్భిణీల్లో అనారోగ్యానికి దారితీస్తున్నాయనే విషయాన్ని చెప్పాలన్నారు.అలాగే బాలికలలో రక్తహీనత నివారించడానికి పౌష్టికాహారం,రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కౌన్సిలర్ బానోతు రమణ నాయక్,డాక్టర్స్, ఏఎన్ఎంలు,మెప్మా టీఎంసీ ఉపేంద్రమ్మ, ఐసిడిఎస్,సి డి ఓ పి,సూపర్వైజర్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల సమస్యపై పరిష్కారం చూపండి

**- స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు దెందుకూరు రైతుల వినతి**



**మధిర మే 18 ప్రభాతవార్త:**

రైల్వే అధికారులు తమ భూముల లో హద్దులు వేస్తూ ఇబ్బందులు కలిగిస్తున్న విషయమై తక్షణం సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ దెందుకూరు రైతులు సోమవారం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం లో భాగంగా కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు.సందర్భంగా చుంచు విజయ్ నేతృత్వంలో కలెక్టరేట్కు వచ్చిన రైతులు మాట్లాడుతూ రైల్వే అధికారులు అక్రమంగా హద్దులు దాటి రైతుల భూముల్లో ప్రవేశించి బెదిరింపులకు పాల్పడుతున్నారని, దెందుకూరు రెవెన్యూ పరిధిలోని చిన్న మరియు సన్నకారు రైతులుగా ఉన్న తాము. 1963 సంవత్సరంలో రైల్వే శాఖ వారు అప్పటి పరిస్థితుల ప్రకారం రైతుల భూములను స్వాధీనం చేసుకున్నారు. అయితే ప్రస్తుతం రైల్వే అధికారులు అప్పట్లో నిర్ణయించిన పాత హద్దులను దాటి ముందుకు వచ్చి, రైతుల సాగుభూముల్లోకి అక్రమంగా ప్రవేశించి కొత్తగా హద్దులు నిర్ణయించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఈ విషయంపై పలుమార్లు రైతులందరం కలిసి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, మా సమస్యకు సరైన పరిష్కారం చూపకుండా, రైల్వే అధికారులు కేంద్ర బలగాలను తీసుకొచ్చి రైతులను అరెస్టు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దీనివల్ల గ్రామంలోని రైతు కుటుంబాలు తీవ్ర ఆందోళన, భయాందోళనలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఈ విషయమైమధిర తాసిల్దార్ డిఆర్ఓ అనుమతులు తీసుకున్నామని పేర్కొంటూ కొన్ని లేఖలను రైల్వే అధికారులు చూపిస్తున్నారనీ పేర్కొన్నారు. కానీ రైతులమంతా కలిసి మధిర తాసిల్దార్ ను సంప్రదించగా,"మేము ఎటువంటి కొలతలు ఇవ్వలేదు, ఎటువంటి అనుమతి పత్రాలు జారీ చేయలేదు" అని స్పష్టంగా తెలిపారన్నారు. తాసిల్దార్ తెలిపిన సమాచారంతో రైల్వే అధికారులు తప్పుడు సమాచారంతో రైతులను ఆందోళనకు గురి చేస్తూ భూములలో హద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. ప్రతి రోజు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ, రైల్వే కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని. చిన్న సన్నకారు రైతులైన మేము జీవనాధారమైన భూమిని కోల్పోతామేమోనని కుటుంబాలతో కలిసి తీవ్ర మానసిక వేదన అనుభవిస్తున్నామన్నారు. తమ ఎదుర్కొంటున్న సమస్యపైఇటీవల పత్రికల్లో కూడా వార్తలు ప్రచురితమయ్యాయని, అయినప్పటికీ స్పందన శూన్యమని అందుకనే మరో మారు జిల్లా కలెక్టర్లు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని ఇప్పటికైనా కలెక్టర్ చెరువు చూపి ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# మణుగూరులో ముమ్మరంగా డిజిటల్ జనాభా గణన హౌస్ లిస్టింగ్ సర్వే

**మణుగూరు, ప్రభాతవార్త, మే 18:**

మణుగూరు మండలం లో డిజిటల్ జనాభా గణన-2027హౌస్ లిస్టింగ్ సర్వేలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని 41వ బ్లాక్‌కు సంబంధించిన హౌస్ లిస్టింగ్ సర్వే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంట్లో నిర్వహించారు. ఇంటి నిర్మాణ వివరాలు (గోడలు, కప్పు, నేల నిర్మాణ పదార్థాలు), ఇంటిలో లభ్యమయ్యే మౌలిక సదుపాయాలు (తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు) నిత్యజీవితంలో వినియోగించే రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, వాహనాలు తదితర అంశాలపై మొత్తం 34 ప్రశ్నలను అడిగి సమగ్ర వివరాలు సేకరించినట్లు . వారు అందించిన సమాచారాన్ని ఆధునిక సాంకేతికత ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయడం జరిగిందని 41వ బ్లాక్ సూపర్వైజర్ సుజాత, ఎన్యూమరేటర్ బి. శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వి.వి. కోటేశ్వరరావు, బి. దేవేందర్, బి. జబ్బర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# నడక యోగ తో ఆరోగ్యానికి మేలు

**- 2 కే రన్ యోగ కార్యక్రమాల్లో అధికారులు ప్రజా ప్రతినిధులు**



**మధిర మే 18 ప్రభాతవార్త :**

ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం పట్టణంలోని ట్యాంక్ బండ్ పై టూ కిరణ్ యోగ కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చైర్పర్సన్ సుజాత టౌన్ సిఐ దోమల రమేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు స్థానిక కౌన్సిలర్లు ప్రారంభించారు. అనంతరం యోగ గురువు నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగ ప్రాముఖ్యత యోగ చేసే పద్ధతులలోని మౌలిక ముఖ్య విధానాలను చూపుతూ చేయించారు. సందర్భంగా చైర్పర్సన్ తో పాటు అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం పై చైతన్యం పెంచేందుకు ప్రభుత్వం 2కే రన్ వంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక చిన్న రన్ చేసి ఆరోగ్యంగా ఉండాలని ఆమె సూచించారు.ఏ కార్యక్రమం విజయవంతానికైనా ప్రజల మద్దతు అవసరమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు విజయవంతం కావడానికి ప్రజల ఆదరణే కారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోడేపూడి రేవతి,నకిరీకంటి రాజేశ్వరి,బుల్లెద్దు విజయ కుమారి,యన్నం కోటేశ్వరరావు,రమణ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు,గద్దల నాని, దోర్నాల రవి,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్లో లిఫ్ట్ భూముల రైతులతో అధికారుల సమావేశం

**మధిర మే 18 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వంగవీడు గ్రామం వద్ద నిర్మిస్తున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద భూసేకరణలో భాగంగా రైతులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని వెల్లడించారు. మంగళవారం ఉ. 10గం.లకు నిర్వహించనున్న ఈ సమావేశానికి మునగాల గ్రామంలో ఈ ప్రాజెక్ట్ కింద ఉన్న రైతులు అట్టి సమావేశానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోగలరని కోరనైనది.

# జిల్లా కేంద్రంలో యోగ, ఏరోబిక్స్ 5కే మారథాన్ రన్...

## - యువజనోత్సవ వారోత్సవాలు "ప్రారంభం"



**కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" లో భాగంగా ఈనెల 18 నుంచి 23వ తేదీ వరకు మండల స్థాయిలలో "యువజన వారోత్స వాలు" అత్యంత ఘనంగా ప్రారంబించడం జరిగినది. ప్రజా ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ రోజు "ఫిట్ యాక్టివ్ తెలంగాణ" అనే నినాదంతో యోగ, ఏరోబిక్స్, 5కే మారథాన్ రన్ కార్యక్రమాన్ని ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్, కొత్తగూడెం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రంలో సుమారుగా 1000 మండి యూత్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... క్రీడలు మరియు శారీరక శ్రమ ద్వారానే ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉందని, ఆరోగ్య తెలంగాణ ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ సాదన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ సుజాత మాట్లాడుతూ... ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని భవిష్యత్తులో కొత్తగూడెం మునిసిపల్ పరిధిలో పెద్ద ఎత్తున క్రీడల మైదానాలను ఏర్పాటు చేస్తామని పాల్గొన్న యువతకు మరియు క్రీడాకారులకు తెలిపారు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ... క్రీడల ద్వారా చిన్న పిల్లల దగ్గర నుంచి అన్ని వయసుల వారు ఆరోగ్యం మరియు ఫిట్నెస్ కలిగి ఉండాలని అందరూ కుడా క్రీడలలో భాగస్వామిలవటం ద్వారా ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ గా ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మునిసిపల్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి , కార్పొరేటర్స్ యం. హరిత, జల్లి శ్రీలక్షి ఆకునూరి సుప్రియ, దంతబోయిన నరేశ్, గుర్రం.వెంకటేశ్వర రావు, క్రీడా సంఘాల ప్రతినిధులు వై. శ్రీనివాస రావు, మహీధర్, కాశి హుసన్, రమేష్, శ్రీధర్, నిరంజన్, ఇమామ్, నబి, ప్రమీల, రఘు, నాగేశ్వర్ రావు, మల్లికార్జున్, నాగేందర్, కళ్యాణ్ ఆఫీసు సిబ్బంది తిరుమల రావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిఎస్ఆర్ నిధులను అందించండి...

## - పంచాయతీ అభివృద్ధికి సింగరేణి సహకారం కావాలి

## - ఏరియా జీఎంను కలిసిన గరీబ్‌పేట సర్పంచ్ దివ్యతేజ



**రుద్రంపూర్, మే 18 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం మోలిక వసతుల కల్పన కోసం సిఎస్ఆర్ నిధులను విడుదల చేసి తమ పంచాయతీని అభివృద్ధి చేయాలని గరిబ్పేట సర్పంచ్ పూసం దివ్య తేజ కోరారు. ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ప్రభావిత ప్రాంతాల పరిధిలో ఉన్న గరిబ్ పేట పంచాయతీలో నెలకొన్న సమస్యలను వివరించారు. సిఎస్సార్ నిధుల ద్వారా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయాలనీ, సింగరేణి సహకారం అందించాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైకాని ఉపేందర్, మాజీ ఎంపీటీసీ కసనబోయిన శీను, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కరీం పాషా, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యుడు బీరెల్లి వీరభద్రం, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కసనబోయిన రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఆర్సిహెచ్పి సమస్యలు పరిష్కరించాలి...

## - హెచ్.ఓ.డిని కలిసిన రజాక్, ఐఎన్టీయూసీ నాయకులు...



**రుద్రంపూర్, మే 18 ప్రభాతవార్త:**

ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి ఆర్సి హెచ్పిలో ఉన్న సమస్యలపై హెచ్ఓడి అజ్మీర శ్రీనివాస్ ను కలవడం జరిగింది. ముఖ్యంగా ఆర్సి హెచ్పి లో టెక్నీషియన్స్ రిటైర్మెంట్ అయినందున ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ ఖాళీలను త్వరగా ఫుల్ ఫిల్ చేయాలని, టెక్నీషియన్స్ లీవ్ పెట్టాలన్న టెక్నీషియన్స్ లేక లీవ్ కూడా దొరకడం లేదని, వారు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అర్హులైన వారికి త్వరగా ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలని, ప్రతి సంవత్స రం వచ్చే ఇంక్రిమెంట్ కూడా అందరికీ వచ్చే విధంగా చూడాలని, ముఖ్యంగా బొగ్గు లారీల వల్ల డస్ట్ బాగా లేస్తున్నందున ఆర్సి హెచ్పి పరిధిలో ఉన్న రోడ్లన్నీ వాటర్ స్ప్రే చేయించాల్సి ందిగా, అలాగే ఆర్ సి హెచ్ బి బ్యాక్ షిఫ్ట్ చేసే టెక్నీషియన్, కన్వర్ ఆపరేటర్లకు, జనరల్ అసిస్టెంట్లకు రానున్నదని అన్నారు. వర్షకాలం రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలని, అర్ సి హెచ్ పీ లో ఎం.వి డ్రైవర్లకు లెదర్ షూ ఇచ్చే విధంగా చూడలని, ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఫిట్ కార్యదర్శి డి. శంకర్ బాబు, నాయకులు, కృష్ణమోహన్, ఎస్. సాంబశివరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కే.కుమార స్వామి, డి. ఉమేష్, దాసరి శ్రీనివాస్,డి.ప్రవీణ్ కుమార్, నరేష్, రమేష్, దుర్గ ప్రసాద్, సంజయ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యుల నడ్డి విరిచిన కేంద్ర ప్రభుత్వం: కొత్వాల

**పాల్వంచ,మే 18,ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం మోపిందని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు. పెట్రోల్,డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు ధరల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా, ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచి ప్రజలను మభ్యపెట్టారని ప్రధాని నరేంద్ర మోడీపై కొత్వాల విమర్శలు గుప్పించారు. సామాన్య,మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టి బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని కొత్వాల హెచ్చరించారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పివికే5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

**రుద్రంపూర్, మే 18 ప్రభాతవార్త:**




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పివికే5ఇంక్లైన్ లో మల్టీ డిపార్ట్మెంట్ టీం ఉదయం మొదటి షిఫ్ట్‌లో, మధ్యాహ్నం రెండో షిఫ్ట్‌లో సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్దవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్దికి కృషి చేయాలనే దృక్పదంతో సింగరేణి మొత్తం11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు సోమవారం కొత్తగూడెం ఏరియాలోని పివికే.5ఇంక్లైన్ లో మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్లో అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్స రంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సి డెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్, పివికే.5 ఇంక్లైన్ మాట్లాడుతూ... మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు, అలాగే వ్యయాన్ని తగ్గించుకొని ఉత్పత్తిని పెంచుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామని, సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ పాల్గొని మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఉద్దేశమును, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం, ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు డిజిఎం(ఈ ఎం) ఐ.వి.ఎస్.బి లక్ష్మణమూర్తి, అడిషనల్ మేనేజర్ (క్వాలిటీ) కే. సత్యనారాయణ రాజు, పర్స నల్ మేనేజర్ ఎల్. తిరుపతి, పద్మావతి గని మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్.కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి షేక్. షకీల్, ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ భుక్యా రమేష్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## టీఎస్ ఆర్‌జెసి ప్రవేశ పరీక్షల్లో గీతాంజలికి రాష్ట్రస్థాయి ర్యాంకులు

**- విద్యార్థులను అభినందించిన పాఠశాల**

**కరస్పాండెంట్ అప్పారావు డైరెక్టర్లు పద్మ, అరుణ్**

**ఖమ్మం విద్యా విభాగం మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టి ఎస్ ఆర్ జె సి పరీక్ష ఫలితాల్లో ఖమ్మం శ్రీనివాస నగర్ లోని గీతాంజలి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన యు. వేదశ్రీ ఎంపీసీ విభాగంలో 150 మార్కులకు గాను 129 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు ను, ఎస్ సాధ్విత 150 మార్కులకు గాను 127 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఎం యశస్విని రాష్ట్రస్థాయిలో 90 వ ర్యాంకును సాధించగా, పి. సాయి చరణ్ రాష్ట్రస్థాయిలో 259 ర్యాంకును, పి .సృష్టి


S.SHANVITHA


U.VEDA SRI

రాష్ట్రస్థాయిలో 285వ ర్యాంకును, పి. మణికంఠ రాష్ట్ర స్థాయిలో 1478 వ ర్యాంకును సాధించారు. గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సంచలన విజయాన్ని నమోదు చేసుకోవడం విశేషం. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టి.వి.అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




## సమ్మర్ క్యాంపుని సందర్శించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం అర్బన్, మే 18(ప్రభాతవార్త):** పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 24 నుండి నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపు ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిఏ దయాకర్ రెడ్డి సందర్శించారని ఫుట్బాల్ క్యాంప్ ఇన్చార్జి బియ్యని కృష్ణయ్య పిడి ఒక ప్రకటనలో తెలియజేశారు. క్రీడాకారులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకొని మంచి క్రీడా నైపుణ్యతను పెంపొందించుకోవాలని రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ మాజీ కార్పొరేటర్లు నిరంజన్



కుమార్ , కృష్ణమూర్తి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలి, గ్రామ పెద్దలు సైదులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మే 18, ప్రభాత వార్త :**



ప్రజా వినతులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామంలోని స్టేట్ పంచాయత్ రాజ్ చాంబెర్ ఫార్మర్ డైరెక్టర్ భీం రెడ్డి పుల్లా రెడ్డి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఎం. అంజయ్య ఇంటి వరకు సిసి డ్రైయిన్ నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయత్ రాజ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం రాజ్యతండా కు చెందిన టి.సునీత, బి.కృష్ణ, సత్యనాగేంద్ర ముగ్గురు కలిపి గుండ్రాతిమడుగు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 46/ఈ/2/1/2 లో కొంత భూమి ఉందని, వీటి మార్కెట్ విలువ అధికంగా ఉందని దీనిని తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ కరీమ్ టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు ఔట్సోర్సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నప్పుడు టర్మినేషన్ పద్ధతిలో విధుల నుండి తొలగించారని తిరిగి తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంఅండ్ హెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**- బూర్గంపహాడ్‌లో వివిధ శాఖల సమన్వయంతో**

**మాక్ డ్రిల్ నిర్వహణ**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు సహాయక చర్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందన, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్, ఎన్‌డీఆర్ఎఫ్ , ఎస్‌డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాణనష్టాన్ని నివారించడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించేలా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి పాల్గొని, బూర్గంపహాడ్ లో నిర్వహిస్తున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తూ వివిధ శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం బూర్గంపహాడ్ మండలంలోని అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రెస్క్యూ, పునరావాస చర్యలను పరిశీలించారు. ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌కు ఆరవ బెటాలియన్ టీజీఎస్పీకి చెందిన కే. శంకర్, సీఆర్పీఎఫ్ కమాండర్ రాజేష్ దోగ్రా అబ్జర్వర్లుగా వ్యవహరించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను లైఫ్ జాకెట్లు, బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చడం, బాధితులకు త్రాగునీరు, భోజనం, వైద్య సేవలు, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించడం వంటి చర్యలను డెమో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా మొత్తం 200 మందిని, 26 పశువులను సురక్షి తంగా బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి



తరలించారు. అక్కడ బాధితులకు తక్షణ వైద్య సేవలు, ఆశ్రయం, త్రాగునీరు, ఆహార సదుపాయాలు కల్పించారు. వివిధ శాఖల అధికారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పశుసంవర్ధక శాఖల సిబ్బంది సమన్వయంతో సేవలు అందించారు. గజఈతగాళ్ల సహాయంతో చేపట్టే రెస్క్యూ విధానాలను కూడా ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, ఆపరేషన్ సెంటర్లు, వైద్య శిబిరాలను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బాధితులకు అందిస్తున్న త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాస సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలు, మందుల పంపిణీ, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి, పశువులకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది బాధితులకు సమన్వయంతో సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు అప్రమత్తత, శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడి అత్యవసర పరిస్థితుల్లో వారు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విపత్తుల సమయంలో "గోల్డెన్ అవర్"లో తీసుకునే చర్యలు ప్రాణ రక్షణకు కీలకమని, శాఖల మధ్య సమన్వయం ద్వారా తక్షణ సహాయం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేసే సామర్థ్యాన్ని ప్రదర్శించిందని, భవిష్యత్తులో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇలాంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో నాగలక్ష్మి , జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, బూర్గం పహాడ్ తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్ అన్నా, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మెడ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ ఎస్ సి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మే 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యాటక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 20న ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు, మే 21న జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై యూట్యూబ్ వీడియో ప్రెజెంటేషన్ చేసిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సర్టిఫికెట్ ప్రదానం చేయబడు తుందని, మే 22న నేలకొండపల్లి బుద్ధ స్థూపం వద్ద స్వచ్ఛత/పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, టూరిజం ఉద్యోగి చంద్రశేఖర్ ఆజాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 18:** గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ బూరెడ్డి స్వాతి సోమవారం ప్రారంభించారు. ఉపాధి హామీ కూలీల సౌకర్యార్థం మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందచేశారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నవారందరూ హాజరు కావాలని సూచించారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కావున ఉపాధి హామీ కూలీలందరూ వేకువ జామున్నే వచ్చి పనులు పూర్తి చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి

- సమిష్టిగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలి
- మణుగూరు ఏరియా ఎండీటీ అవగాహన

సదస్సులో జీఎం దుర్గం రామచందర్



**మణుగూరు, ప్రభాతవార్త, మే 18:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ2 లో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ (ఎండీటీ ) ఆధ్వర్యంలోసోమవారం ఘనంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ డిపార్ట్ మెంట్ బృందం కన్వీనర్, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థను ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బొగ్గు సంస్థలకు ఆదర్శంగా నిలబెట్టేందుకు ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులనునిర్వర్తించాలన్నారు. 202526 ఆర్థిక సంవత్సరంలో పీకేఓసీ2 గనిలో అధికారులు, కార్మికులు సమిష్టి కృషితో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించారని పేర్కొంటూ, రానున్న కాలంలో నిర్దేశిత లక్ష్యాలను వంద శాతం చేరుకోవడానికి మరింత శ్రమించాలని ఆయన అన్నారు. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో ఏరియా ప్రగతిలో భాగస్వాములు అవుతూ 202627 ఆర్థిక సంవత్సరానికి గాను మణుగూరు ఏరియా నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 96.26 లక్షల టన్నులు, అలాగే కంపెనీ వార్షిక లక్ష్యమైన 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సమిష్టి కృషితో సాధించాలని అన్నారు. కంపెనీ ముందున్న మార్కెట్ సవాళ్లు, ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, మట్టి తొలగింపు, బొగ్గు రవాణా తదితర కీలక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ బొగ్గు వెలికితీతకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన సూచించారు. మణుగూరు ఏరియా లక్ష్యాలు (202627), బొగ్గు ఉత్పత్తి 96.26 లక్షల టన్నులు (భూగర్భ గనులు 2.20 లక్షల టన్నులు, ఉపరితల గనులు 94,116 లక్షల టన్నులు), మట్టి తొలగింపు 664 లక్షల క్యూ.మీ (కంపెనీ పావెల్స్ 1400 లక్షల క్యూమి, ఆఫ్ లోడింగ్ 524 లక్షల క్యూ.మీ), బొగ్గు రవాణా 96.26 లక్షల టన్నులు, ఉత్పాదకత 13.46 టన్నులు, యంత్రాల వినియోగం ఖర్చు భారీ యంత్రాల ద్వారా మట్టి తొలగింపు ఖర్చు ఎక్కువగా ఉన్నందున, యంత్రాల పని గంటలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పావెల్స్, డంపర్ల నిరుపయోగ సమయాన్ని ( తగ్గించడం ద్వారా ఉత్పత్తిని గణనీయంగా పెంచవచ్చని సూచించారు. నూతన ప్రాజెక్టుభవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మణుగూరులో 2,10 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నూతన ప్రాజెక్టు (మణుగూరు ఓసీ ఎక్స్ టెన్షన్ ) ప్రారంభించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టూ జీఎం బి. శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, పీఓ పీకేఓసీ ఎం. శ్రీరమేశ్, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్, ఓసి2 సురేశ్, ఫైనాన్స్ మేనేజర్ పి.రమేశ్, గుర్తింపు సంఘం సెక్రటరీ వై. రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి. మదన్ నాయక్, ఓసి2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరతను తీర్చండి

- చింతిర్యాలకు బిటి రోడ్డును మంజూరు చేయండి
- ప్రజావాణిలో వినతిపత్రం అందచేసిన సర్పంచ్ ఉప సర్పంచ్



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 18:**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చింతిర్యాల గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్ పాల్గొని వివిధ సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతిర్యాల క్రాస్ రోడ్డు నుండి చింతిర్యాల వరకు సుమారు ఐదు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు ధ్వంసమై నాలుగు సంవత్సరాలయిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారని సమస్య తీవ్రత దృష్ట్యా బిటి రోడ్డును నిర్మించాలని, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి ఇవ్వాలని అర్హత కలిగిన పది కుటుంబాల వారు ఎల్ 3లో ఉన్నారని వారిని ఎల్ 1 లోకి మార్చి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లులు ఇసుక కొరత తో ఆగిపోయాయని, ప్రక్కనే గోదావరి నది ఉన్నా ఇసుక లభించటం లేదని, ఇంటి నిర్మాణాల కోసం ఇసుకను తోలుకుంటుంటే అధికారులు అడ్డు చెపుతున్నారని, లబ్ధిదారులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, వెంటనే వారికి ఇసుక కొరతను తీర్చే విధంగా చూడాలని, ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఇంటి పన్నులు రావడానికి ఇబ్బంది కలుగుతుందని, తద్వారా గ్రామ పంచాయతీ ఆదాయం తగ్గుతుందని, ప్రతి ఒక్కరికి ఎటువంటి షరతులు లేకుండా ఇంటి పన్నులు ఇవ్వాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందచేశామన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ

- దోపిడీ లేని సమాజం కోసం పోరాడుదాం
- మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో వక్తలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే18:**




భారతదేశంలో దోపిడి లేని సమాజం కోసం పోరాడిన మహానేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాసులు అన్నారు, సోమవారం రోజు పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతి పరులకు మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పాయం భద్రయ్య ఆవిష్కరించారు, అనంతరం సిపిఎం పార్టీ విశిష్టత అనే అంశాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, సిపిఎం పార్టీ నిర్మాణం అనే అంశాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ బోధించారు, వారు మాట్లాడుతూ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య శ్రమ జీవుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు, సుందరయ్య సామాజిక వివక్షత లేని సమాజం కోసం కృషి చేసిన మహానాయకుడని అన్నారు, దున్నేవాడికే భూమి పంచాలని పోరాడిన చరిత్ర సిపిఎం పార్టీదని అన్నారు, వర్గ పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, మండల కార్యదర్శి పాయం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, ఎస్వీ భద్రయ్య, మోకాళ్ళ రమేష్, పాయం విజయ, పగడాల అశోక్ రెడ్డి, బొద్దు రాములు, జానకమ్మ, మోకాళ్ళ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు,

## అశ్వాపురం ఎంపిడిఓ ఆధ్వర్యంలో 2 కె రన్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 18:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫిట్ అండ్ యాక్టివ్ 2 కె రన్ ను అశ్వాపురం మండల కేంద్రంలో ఎంపిడిఓ ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక గౌతమీ నగర్ కాలనీ గేటు వద్ద నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పుర ప్రముఖులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి నివారణకు 14 లక్షలు మంజూరు చేసిన పాయం

- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 18:**
వేసవిలో త్రాగు నీటి ఎద్దడి ఏర్పడటంతో రామచంద్రాపురం పంచాయితీ సర్పంచ్ బూరెడ్డి స్వాతి, చింతిర్యాల సర్పంచ్ ఎనిక ఉషారాణి ల వినతి కి స్పందించి వెంటనే 14 లక్షల రూపాయల ను మంజూరు చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. అశ్వాపురం మండలం లో వేసవి లో నీటి ఎద్దుర్కొంటున్న గ్రామాలను గుర్తించి అవసరమైనచోట హ్యాండ్ బోర్లు, బోరు మరియు మోటర్లు ఏర్పాటు చేయుటకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా చింతిర్యాల, రామచంద్రాపురం, చంద్రబోడు గ్రామపంచాయితీలలో ఉన్న సమస్యను స్థానిక పంచాయతీ సర్పంచ్ లు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన 14 లక్షల రూపాయలు మంజూరు చేసే అధికారులతో మాట్లాడి వెంటనే బోర్లు వేయాలని చెప్పి ఈ రోజు చింత్రియాల పంచాయితీ పరిధిలో 10 లక్షలతో, రామచంద్రాపురం పంచాయితీ లో 4 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బోర్లు వేయించడం జరిగింది. సమస్య వేగంగా పరిష్కారం కావటంతో ఆయా గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, సర్పంచ్ లు బూరెడ్డి స్వాతి, ఎనిక ఉషారాణి, ఉపసర్పంచ్ లు పున్నారెడ్డి, పోడియం మల్లేశ్వరరావు, బూరెడ్డి వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, ఎనిక రవి, మంచు ఏకాంబరం, మాదిరెడ్డి వెంకటరెడ్డి, రావులపల్లి వెంకటనర్సయ్య, కడబోయిన వీరయ్య, వెంగళ సోమిరెడ్డి , తెల్లం నాగరాజు, తోకల వీరన్న, కొమ్ము భద్రయ్య , దినదరపు ప్రసాద్ రెడ్డి, వాంకుడోత్ వెంకన్న, బానోతు కృష్ణ, మిట్టకంటి అఖిల్, పగడాల అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రణాళిక సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, మే 18 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న"99 రోజుల అభివృద్ధి ప్రణాళిక"పై సోమవారం విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె



ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని 27 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు అధికారులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుద్ధం, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట అర్బన్, మే 18 ప్రభాతవార్త:*

యువత క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఫిట్ యాక్టివిటీలో భాగంగా మండల కేంద్రం అశ్వారావ పేటలో సోమవారం ఉదయం చేపట్టిన 2కె రన్‌ను ఎమ్మెల్యే జారె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు కేటాయిస్తున్నారని, శారీరక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే ప్రభుత్వం ఫిట్ ఆక్టివిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా మైదానాలను శుభ్రపరచి యువతకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.



# ఈనెల 20న మెడికల్ షాపుల బంద్

## తహసిల్దార్, ఎస్సైలకు వినతిపత్రం అందజేసిన అసోసియేషన్

*దమ్మపేట, మే 18, ప్రభాతవార్త:*

ఈ నెల 20వ తేదీ (బుధవారం) నాడు నిర్వహించ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మెడికల్ షాపుల బంద్‌కు సంబంధించిన వివరాలను తెలియ



జేస్తూ సోమవారం దమ్మపేట తహసిల్దార్, స్థానిక ఎసఐకి అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మందుల దుకాణాల న్నింటినీ మూసివేసి నిరసన తెలపనున్నట్లు వారు ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. తమ నిరసన కార్యక్రమానికి సహకరించాల్సిందిగా వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, మెడికల్ షాపుల నిర్వాహకులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో కౌన్సిలర్ దంపతుల వివాహ వార్షికోత్సవం

*అశ్వారావుపేట అర్బన్, మే 18, ప్రభాతవార్త:*

సమాజ సేవలోనే పరమార్థం ఉందంటూ 14వ వార్డు కౌన్సిలర్ దంపతులు తమ 21 వ వివాహ వార్షికోత్సవాన్ని వినూత్నంగా జరుపు కున్నారు. డాక్టర్ భూక్య ప్రసాద్‌రావు వారి సతీమణి 14 వ వార్డు



కౌన్సిలర్ సభ్యులు భూక్య ఉదయ జ్యోతి దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకుని స్థానిక "అమ్మ సేవాసదనం" వృద్ధాశ్రమంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కౌన్సిలర్ దంపతులు కేక్ కట్ చేసి తమ వివాహ బంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నివాసులకు నిత్యావసరాలైన బియ్యం, బట్టలు, దుప్పట్లను, పండ్లను వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసాని పద్మ దంపతులు, బిఆరఎస్ మండల ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కర్ రావు, జూపల్లి రమణారావు, బీఆరఎస్ యువ నాయకులు బానోత్ నవీన్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివ ద్ధే నా లక్ష్యం: ఎమ్మెల్యే జారె

## రూ.1.80కోట్ల అభివ ద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, మే 18 ప్రభాతవార్త:*

నియోజకవర్గ అభివ ద్ధే నా ప్రధాన లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం సుమారు రూ.1.80కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించి గ్రామంలోని అంతర్గత రహదారులు మెరుగుపడటం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నడిమిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాది పడే అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అనంతరం ఆసుపాక, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం పంచాయతీ పరిధిలోని అసువారిగుంపులో సి.సి. రోడ్ల ప్రారంభోత్సవంతో పాటు చిచ్చుడిగుంపులో ప్రైమరీ స్కూల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రైమరీ స్కూల్ పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనందించడమే తమ లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.






# 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

*దమ్మపేట రూరల్ మే 18 ప్రభాతవార్త :*

ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ నేపథ్యంలో సోమవారం దమ్మపేట మెడికల్ షాప్ ల యూనియన్ ఆధ్వర్యంలో దమ్మపేట తహసిల్దార్ , ఎస్సై లకు వినతి పత్రాన్ని అందించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో దేశం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మెడికల్ షాపులు బంద్ పాటిస్తున్నాయని సమాచారం ఉందన్నారు. దేశంలోని 12.40 లక్షల మంది కెమిస్టు క్రమశిక్షణతో నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యమం కేవలం వ్యాపారాన్ని కాపాడుకోవడానికి మాత్రమే కాదని, దేశంలోని కోట్ల మంది పౌరుల, ఆరోగ్య భద్రతను, మందుల నాణ్యతను, సరైన పంపిణీని, రోగుల గోప్యతను దేశంలో జవాబుదారీతనంతో కూడిన ఔషధ పంపిణీ వ్యవస్థను రక్షించే ఒక జాతీయ ఉద్యమం అని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు దారా సతీష్, తాండవ కృష్ణ, చారి, ప్రవీణ్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2ఖ రన్

## పరిగెత్తుతూ ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, మే 18, ప్రభాతవార్త:*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం మండల కేంద్రం దమ్మపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ తదితర అధికారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహంగా పాల్గొని పరిగెత్తారు. ఈ క్రమంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే జారే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు. మండలానికి ఒక క్రీడా మైదానం, క్రీడా వారోత్సవాల్లో భాగంగా ఏదొక ఒక ప్రతీ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, కార్యదర్శి బండి అనంత కుమార్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# టి జి ఎఫ్ సెట్2026 ఫలితాలలో న్యూ ఎరా వారి న్యూ లిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్ విద్యార్థుల విజయకేతనం”

*వైరా టౌన్ మే 18 (ప్రభాత వార్త)*

తెలంగాణ ఎఫ్ సెట్ (ఇంజనీరింగ్ !! అగ్రికల్చర్, ఫార్మసీ) వారు 2026 వ సంవత్సరానికి గాను, మే 17 వ తేదీన ప్రకటించిన ఫలితాలలో న్యూ లిటిల్ ఫ్లవర్ ఫౌండేషన్, పూర్వ విద్యార్థులు. మరియు ప్రస్తుత మా విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను కనబర్చి విజయ దుందుభి మోగించారు. 2026 వ సంవత్సరానికి గాను టీజీ ఎఫ్ సెట్ నందు మా విద్యార్థులు 94!! క్వాలిఫై అయినారు. ఇందుకు కళాశాల కరస్పాండెంట్






డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అత్యున్నత ర్యాంక్ సాధించిన మా విద్యార్థులు : నాగినేని గోపిక అక్షయ (ర్యాంక్ 1036) కే. ఈశ్వర్ (ర్యాంక్ 2267) యం. ఆర్పణ (ర్యాంక్ – 3548) వి. యశ్వంత్ (ర్యాంక్ – 3646)పి. తేజ్ చరణ్ (ర్యాంక్ – 3779) యస్. కె. నిహాల్ (ర్యాంక్ – 4504) జె. కీర్తన (ర్యాంక్ – 5413) జి. ఉదయశ్రీ (ర్యాంక్ – 8826) ఓ. రుద్రాణి దేవి (ర్యాంక్ – 9146) ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ వైరా డివిజన్ లోనే గాకుండా యావత్తు ఖమ్మం జిల్లా స్థాయిలోనే విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చినందుకు మా విద్యాసంస్థలకు ఎంతో గర్వకారణం అన్నారు. న్యూ ఎరా వారి న్యూ లిటిల్ ఫ్లవర్ మొదటి నుండి కూడా జాతీయ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహించేటటువంటి జె ఈ ఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఎఫ్ సెట్ లాంటి పోటీ పరీక్షలలో మా విద్యార్థులకు తర్ఫీదు ను ఇవ్వడమే మా కర్తవ్యం అని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ యమ్. భువన ప్రసాద్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంబాల కుంటలో ఉపాధి పనులు ప్రారంభించిన ముచ్చర్ల సర్పంచ్

*కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల కంబాల కుంటలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణం లో నిర్మిస్తున్న మూత్రశాల నిర్మాణ పనుల ను పరిశీలించారు. పెన్షన్ దారుల బయో మెట్రిక్ ను కూడా ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, పం చాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**విత్తన,పురుగుమందుల,ఎరువుల డీలర్లతో సమావేశం.**

**విత్తన డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి.**

**వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) కరుణశ్రీ.**

*ఏన్కూరు, మే 18, ప్రభాతవార్త :*

నకిలీ ఎరువులు..మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడిఏ) క రుణశ్రీ హెచ్చరించారు. మండల కేంద్రమైన ఏనుకూరు రైతు వేదికలో మండలంలోని విత్తన..పురుగు మందుల..ఎ రువుల అమ్మే డీలర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు కరుణ శ్రీ మాట్లాడు తూ..రాబోవు ఖరీఫ్ లో ఎటువంటి నకిలీ విత్తనాలు..ఎరువులు..పురుగు మందులు..



విక్రయించడానికి వీలులేద ని..అటు వంటి వారిపై పూర్తిగా నిఘా ఉంచామని..నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చ రించారు. సరైన ధరలకు సరైన మందులను..ఎరువులను. .విక్రయించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీ సుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎరువులు..పురుగు మందులు..విత్తన డీలర్లు అందరూ చట్టానికి లోబడి వ్యా పారం చేయాలని ఆమె అన్నారు. డీలర్లు అందరూ రైతులకు బిల్లులు ఇవ్వాలని..స్టాక్ రిజిస్టర్..మెయింటెనెన్స్ చే యాల ని..ఏరోజుకి ఆ రోజు స్టాక్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని ఆమె అన్నారు. డీలర్లు తప్పనిసరిగా తమ లైసెన్సు లను రెన్యువల్ చేయించుకోవాలని..డోర్ నెంబర్లు..గోడౌన్ నెంబర్లు..మార్పు ఉంటే అటువంటి వాటిని లైసెన్సులో పొందుపరుచుకోవాలని ఆమె సూచించారు. లైసెన్స్..స్టాక్ బోర్డు రైతులకు స్పష్టంగా కనిపించేలా దుకాణంలో పెట్టా లని ఆమె అన్నారు. ప్రతి దుకాణ ఎదుట ఎరువులు..విత్తనాల ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని ఆమె సూచిం చారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు..ఎరువులను విక్రయించాలని ఆమె అన్నారు. విత్త నాలు..ఎరువు లు నిల్వల వివరాలను రోజువారిగా రిజిస్టర్లో పొందుపరచాలని ఆమె తెలిపారు. అనుమతి లేని హెచ్.టి పత్తి విత్త నాలపై అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అడ్వాన్స్ బుకింగ్ పేరుతో రాత్రులు గ్రామాల్లో తిరిగే వారి స మాచారాన్ని స్థానిక పోలీస్ శాఖకు..లేదా వ్యవసాయశాఖకు.. లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియపరచాలని..మరి యు అటువంటి విత్తనాలను ఎవరు కూడా కొనకుండా నిలువరిం చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె కో రారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు, మండల విస్తరణ అధికారులు భాగ్య లహరి. అశోక్, కోసూరి కమలాకర్, ఏన్కూరు డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిశెట్టి చిట్టిబాబు, రాయల వీరభ ద్రం, పిన్ని వెంకటనారాయణ, మరియు డీలర్లు పాల్గొన్నారు.

# వైరాలో యువజన వారోత్సవాలు ప్రారంభం

*వైరా టౌన్ మే 18 (ప్రభాత వార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’లో భాగంగా సోమవారం వైరా ప్రాజెక్ట్ బతుకమ్మ ఘాట్ సమీపంలో యువజన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం నిర్వహించిన ‘యోగా, నడక’ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపా చంద్రకళ, వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. శారీరక, మానసిక ఉల్లాసానికి యోగా, నడక ఎంతగానో దోహదపడతాయన్నారు.






# కారేపల్లి లో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

**యువత ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయంఅధికారులు**

*కారేపల్లి మే 18 ప్రభాతవార్త*

యువత డ్రగ్స్ బారిన పడకుండా వారి ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ చేయమని అధికారులు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారంరాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. . ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలో యువతకు ఆరోగ్య చైతన్యం కల్పిస్తూ యోగ ప్రాముఖ్యతను వివరించేందుకు ఈ




శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో సింగరేణి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఇన్ చార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువ జీవితాలను నాశనం చేస్తాయని, యోగ మనసుకు ప్రశాంతతను, శరీరానికి దృఢత్వాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి యువత భష్యత్తును తీర్చుదిద్దుకుని ప్రగతి బాటలో పయనించాలని సూచించారు. డ్రగ్స్ కలిగి ఉన్నా, విక్రయించినా కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. కాలేజీలు, స్కూళ్లను డ్రగ్ ఫ్రీ ప్రదేశాలుగా మలిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ తీసుకుంటే విద్యార్థుల జీవితాలతో పాటు వారి కలలు, కుటుంబాలు కూడా విచ్ఛిన్నం అవుతాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ గెట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య అప్పయ్యగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ రావోయి తండా సర్పంచ్ భూక్య బాలు భజ్జ తండ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు వివిధ పంచాయతీ కార్యదర్శులు యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం తండా పంచాయతీలో జరిగిన పశువుల వేలం

**పంచాయితీలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలిఎంపీడీవో రవీంద్ర ప్రసాద్**

*కారేపల్లి మే 18 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గంగారం తండా గ్రామపంచాయతీ కార్యాలయము నందు సోమవారం గ్రామ సర్పంచ్ ను నావత్ కిరణ్ కుమార్ అధ్యక్షతన ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ సమక్షంలో రెండు ఆవులకు సంబంధించి బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ పాట లో ఐదుగురు పాల్గొనగా భూక్య శంకర్ 55 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నూరు శాతం ఇంటి పనులు వసూలు చేయాలని సూచించారు. పంచాయతీ ఆదాయ వనరులు పెంపు క్రమంలో గ్రామస్తులు గ్రామపంచాయతీ కి సహకరించాలని కోరారు. పంచాయతీ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. వీధులలో చెత్తాచెదారం తొలగించడంతోపాటు పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ గంగారం తండాపంచాయతీ కార్యదర్శి భూక్య వెంకటేష్ ఉపసర్పంచ్ తేజావత్ శైలజ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెంలో ప్రత్యేక సమగ్ర సవరణ సహాయ కేంద్రం ప్రారంభం

## ఓటర్ల సందేహాల నివృత్తికి తహసీల్దార్ లూథర్ విల్సన్ చర్యలు

తిరుమలాయపాలెం, మే 18 (ప్రభాత వార్త)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను తిరుమలాయపాలెం మండలంలో పకడ్బందీగా చేపట్టి, నిరంతరం పర్యవేక్షి స్తున్నామని తహసీల్దార్ లూథర్ విల్సన్ వెల్లడించారు. సమగ్ర సవరణలో ఏ విధమైన పొరపాట్లకు అవకాశం లేకుండా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఖమ్మం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మండల



స్థాయిలో అన్ని ఏర్పాట్లను సమీక్షి స్తున్నామని ఆయన వివరించారు. ఓటర్లకు ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసేందుకు, అవసరమైన సూచనలు అందించేందుకు తహసీల్దార్ కార్యాలయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, దాని పనితీరును స్వయంగా పర్యవే క్షి స్తున్నామని తెలిపారు. సహాయ కేంద్రంలో విధులు నిర్వర్తించే సిబ్బందిని నియమించి, వారి బాధ్యతలను కూడా సమీక్షి స్తున్నామని పేర్కొన్నారు. సమగ్ర సవరణలో తొలి దశగా ప్రస్తుత ఓటరు జాబితాలోని ప్రతి ఓటరు వివరాలను, 2002 ఓటరు జాబితాలోని వారి పేరు, తల్లి లేదా తండ్రి ఓటుతో అనుసంధానం చేసే ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షి స్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ప్రతి ఓటరు తమ స్థానిక బూత్ స్థాయి అధికారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. మరణించిన ఓటర్లు, ఒకటికి మించి నమోదైన ఓటర్ల వివరాలు తెలిస్తే వెంటనే బూత్ స్థాయి అధికారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదనపు వివరాల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ పుటను చూడవచ్చు లేదా తన పర్యవేక్షణలో కొనసాగుతున్న తిరుమలాయపాలెం మండల సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని తహసీల్దార్ లూథర్ విల్సన్ సూచించారు.

# హస్నాబాద్‌లో అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనం ప్రారంభం

## సర్పంచ్ కోపూరి పద్మ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరింపు

తిరుమలాయపాలెం, మే 18 (ప్రభాత వార్త)

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనాన్ని సర్పంచ్ కోపూరి పద్మ ప్రారంభి ంచారు. గ్రామంలో గతంలో రెండు అంగన్‌వాడీ సెక్టార్లు ఉన్నప్పటికీ, ఒకే భవనంలో పాఠశాల ఆవరణలో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పిల్లల సంఖ్య పెరగడం, సౌకర్యాల కొరత కారణంగా తల్లిదండ్రులు, గ్రామస్తులు నూతన భవనం కోసం కోరుతున్నారు. గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని సోమవారం సర్పంచ్ కోపూరి పద్మ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో ఇకపై రెండు సెక్టార్లను విడివిడిగా నిర్వహించనున్నామని, చిన్నారులకు ఆటపాటలకు, బోధనకు అనుకూలమైన వాతావరణం లభిస్తుందని అంగన్‌వాడీ సిబ్బంది తెలిపారు. నూతన భవనం పిల్లల విద్యకు, ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, సిడిపిఓ, సూపర్వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, వార్డు సభ్యులు,



# తహసీల్దార్, ఎస్సై లకు వినతి పత్రాలు అందజేత

నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:



ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన నేలకొండపల్లిలో మెడికల్ షాప్స్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆఅసోసియేషన్ నేలకొండపల్లి శాఖ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్, స్థానిక ఎస్సై పి.సంతోష్ లకు వారు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేలకొండపల్లి శాఖ కార్యదర్శి పగిడిమర్రి వెంకటేశ్వరరావు, కోశాధికారి పసుపులేటి ఉపేందర్, ప్రతినిధులు ఒరుగంటి నారాయణరావు, స్వామి సాయిబాబా, చలువాది సురేష్, ఫరీద్ బాబా, రాంప్రసాద్, రాజశేఖర్, గోపి, ఉదయ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడులో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం!

## పదవ తరగతి మొదటి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

తిరుమలాయపాలెం, మే18(ప్రభాత వార్త)

బచ్చోడు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పరస్పరం పంచుకున్నారు. ఎంతోకాలం తర్వాత కలుసుకున్న మిత్రులు ఆత్మీయంగా మాట్లాడుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. గురువుల సేవలను స్మరించుకుంటూ, వారి మార్గదర్శకత్వం తమ జీవితాల్లో ఎంతగానో దోహదపడిందని పూర్వ విద్యార్థులు కొనియాడారు. కార్యక్రమంతా స్నేహపూర్వక వాతావరణంలో సాగి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయంగా నిలిచింది. 1992 నుండి 2002 వరకు బచ్చోడులో మొదటి బ్యాచ్ 10వ తరగతి ప్రారంభమైన విషయాన్ని పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. దశాబ్దకాలంగా సేవలందించిన గురువులను ఒకే వేదికపైకి చేర్చి సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురువులు, జ్యోతిబాస్, రమణరావు, చంద్రశేఖర్, సుగుణబాయి, స్వర్ణలత, శ్రీమతి లత, జ్యోతి, ఉపేందర్, సాయిరాం, దేవి, వాణి పూర్వ విద్యార్థులు,



గొర్రెపాటి రమేష్, శ్రీను, గొర్రెపాటి నగేష్, బాబు, పుల్లయ్య, రంగారావు, ఉపేందర్, వల్లపు రవి, ఉమా, జ్యోతి, రమణ, హరిత పాల్గొన్నారు.




# మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయం

## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి



వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గత మూడు నెలల వ్యవసాయ మార్కెట్ ఆదాయం, ఖర్చులను మార్కెట్ కమిటీ కార్యదర్శి ఏ.పంతులు సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు అందరికీ అందుబాటులో ఉండేందుకు రెండు గోదాములు నిర్మించడానికి ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మీసా నాగేశ్వరరావు, చిట్టూరి అచ్చయ్య, సూరేపల్లి రవి, మొక్క ఉపేంద్ర, చాట్ల సత్యనారాయణ, తిప్పని సరోజిని, బానోత్ సైదా నాయక్, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ ప్రారంభం

నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం



నేలకొండపల్లి లోని పిఏసిఆర్ సెంటర్ నందు 2కే రన్ ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామం నుండి కొత్తకొత్తూరు గ్రామం వరకు 2కే రన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్, స్థానిక ఎస్సై పి.సంతోష్, ఎంపీఓ సిహెచ్. శివ, ఆర్ఐలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి సంపత్, బోదులబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ సాహెబ్ అలీ, పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# ఎట్టికేలకు లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

కారేపల్లి మే 18 ప్రభాతవార్త

అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని, తులిస్య తండా గ్రామంలో, గత కొద్ది సంవత్సరాల నుండి "లో ఓల్టేజ్" సమస్య తో ఇబ్బందులు పడుతున్న క్రమంలో విద్యుత్ సిబ్బంది చొరవతో కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చారు.గత కొద్ది సంవత్సరాలుగా తులిస్య తండా గ్రామంలో "లో ఓల్టేజ్" కారణం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అట్టి



సమస్యను ఏఈ దృష్టికి తీసుకెళ్లగా కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి సోమవారం ట్రాన్స్ఫార్మర్స్ విద్యుత్ సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ శాపావత్ నాగులు నాయక్ పాల్గొని సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



**బూర్గంపాడులో వివిధ శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహణ**

**సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ, వరదలు, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు మరియు సహాయక చర్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి హరిచందన, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎన్డీఎంఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో విపత్తుల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాణ నష్టాన్ని నివారించడమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని సూచించారు. అత్యవసర పరిస్థి తుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు తక్షణ సహాయం అందించేలా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలసి పాల్గొని, బూర్గంపాడులో నిర్వహి స్తున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పర్యవేక్షి స్తూ వివిధ శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం బూర్గంపాడు మండలంలోని అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి రెస్క్యూ, పునరావాస చర్యలను పరిశీలించారు. ఫైర్ శాఖ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌కు ఆరవ బెటాలియన్ టీజీఎస్పీకి చెందిన కే. శంకర్, సీఆర్పీఎఫ్ కమాండర్ రాజేష్ దోగ్రా అబ్జర్వర్లుగా వ్యవహరించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను లైఫ్ జాకెట్లు, బోట్లు సహాయంతో సురక్షి త ప్రాంతాలకు తరలించడం, అంబులెన్స్‌ల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చడం, బాధితులకు త్రాగునీరు, భోజనం, వైద్య సేవలు, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించడం వంటి చర్యలను డెమో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు ఎస్సీ కాలనీ నుంచి 10 మంది గర్భిణీలు, 45 మంది చిన్నారులు సహా మొత్తం 200 మందిని, 26 పశువులను సురక్షితంగా బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ బాధితులకు తక్షణ వైద్య సేవలు, ఆశ్రయం, త్రాగునీరు, ఆహార సదుపాయాలు కల్పించారు. వివిధ శాఖల అధికారులు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో చేప ట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫైర్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పశుసంవర్ధక శాఖల సిబ్బంది సమన్వయంతో సేవలు అందించారు. గజఈతగాళ్ల సహాయంతో చేపట్టే రెస్క్యూ విధానాలను కూడా ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, ఆపరేషన్ సెంటర్లు, వైద్య శిబిరాలను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. బాధితులకు అందిస్తున్న త్రాగునీరు, భోజనం, తాత్కాలిక నివాస సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలు, మం దుల పంపిణీ, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి, పశు వులకు అవసరమైన వైద్య సేవలు అందు బాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది బాధితులకు సమన్వయంతో సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ముందస్తు అప్రమత్తత, శాఖల మధ్య సమన్వ యం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టా లను తగ్గించ వచ్చున్నారు. ఎన్సీసీ విద్యార్థులతో మాట్లాడి అత్యవసర పరిస్థితుల్లో వారు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. విపత్తుల సమయంలో "గోల్డెన్ అవర్"లో తీసు కునే చర్యలు ప్రాణ రక్షణకు కీలకమని, శాఖల మధ్య సమన్వయం ద్వారా తక్షణ సహాయం అందిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాక్ డ్రిల్ ద్వారా జిల్లా యంత్రాంగం అత్య వసర పరిస్థితుల్లో సమన్వయంతో, క్రమ శిక్షణతో పనిచేసే సామర్థ్యాన్ని ప్రదర్శిం చిందని, భవి ష్యత్తులో సంభవించే ప్రకృ తి వైపరీ త్యాలను సమర్థవంతంగా ఎదుర్కొ వడానికి ఇలాంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయో గకరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగ లక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి బాబురావు, బూర్గం పహాడ్ తాసిల్దార్, ఎంపీడీ వో, సంబంధిత శాఖల అధికా రులు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డిఆర్ఎఫ్, ఎన్ఎన్సి సిబ్బంది, పాల్గొన్నారు.

# వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు**

కొత్తగూడెం, మార్చి 19 ప్రభాతవార్త



ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి శ్రీరామ్‌తో కలిసి స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన నూతన డిఆర్ఓ ఎస్. పద్మావతి

కొత్తగూడెం, మే 18 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా రెవెన్యూ అధికారిగా (డిఆర్ఓ) నియమితులైన ఎస్. పద్మావతి సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చించారు.





# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం**

**కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ**

కొత్తగూడెం క్రైమ్, మార్చి 19 ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ అండ్ ఎం ఫంక్షన్ హాలు నందు పట్టణంలోని మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుం డా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మత సామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. రాబో యే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తా వు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణంలోని అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి పాల్గొన్నారు.

# టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**యువ టూరిజం క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మార్చి 19 ప్రభాతవార్త



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగం గా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే 18 నుండి 23 వరకు నిర్వహిం చనున్న టూరిజం వారోత్సవాల సందర్భంగా "యువ టూరిజం క్లబ్" పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత టూరిజం రంగంపై అవగాహన పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు యువతలో పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి పెంచడంతో పాటు వారసత్వ సంపద పరిరక్షణపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. టూరిజం వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మే 19న పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద టూరిజం అవేర్‌నెస్ డ్రైవ్, మే 20న లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ రాక్ కేవ్స్ వద్ద హెరిటేజ్ వాక్, మే 21న జిల్లాలోని యూట్యూబర్లతో సమావేశం, మే 22న బౌద్ధ రాక్ కేవ్స్ ప్రాంతంలో స్వచ్ఛత డ్రైవ్, మే 23న పాల్వం చలోని ఐడాక్‌లో బ్రాండ్ కిట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ మ్యూజియాలజీ" "సర్టిఫికేట్ కోర్స్ ఆన్ ఆర్కి యాలజీ" కోర్సులను యువత వినియోగించుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కోర్సుల ద్వారా పర్యాటక, పురావస్తు, మ్యూజియం రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కోర్సులకు సంబం ధించిన పూర్తి వివరాల కోసం 9849905722, 9849905723, కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజును సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.